# EXPERIMENT – 1

# STATIC ELECTRICITY

**ఉద్దేశ్యము :** వివిధ వస్తువులతో రుద్దడం వల్ల వస్తువులు పొందిన ఆవేశాల ప్రభావాన్ని పరిశీలించుట.

**కావలసినవి :** రీఫిల్, బెలూన్, దువ్వెన, పెన్సిల్ ఎరేజర్, స్టీల్ స్పూన్, కాగితం, పాలిథీన్ కాగితం, ఉన్ని గుడ్డ, పొడి వెంట్రుకలు

**సిద్ధాంతం :** కొన్ని వస్తువులను, కొన్ని ప్రత్యేక వస్తువులతో లేదా పదార్థాలతో రుద్దడం వల్ల వాటికి ఆవేశం ఏర్పడుతుంది. దీనినే స్థిర విద్యుత్ ఆవేశం అంటారు.





## విధానము :

1. మామూలు కాగితంను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి ఉంచాలి.
2. ఇపుడు రీఫిల్‌ను కాగితంతో కొద్ది సేపు రుద్దాలి. రుద్దబడిన రీఫిల్ ను కాగితం ముక్కల వద్దకు తీసుకురావాలి.
3. రీఫిల్ కు కాగితం ముక్కలు ఆకర్షింపబడినాయా ? ఆకర్షింప బడలేదా? పరిశీలించండి.
4. పరిశీలనలను పట్టికలో నమోదు చేయండి.
5. ఇపుడు రీఫిల్ ను క్రమంగా పాలిథీన్ కాగితం, ఉన్ని గుడ్డ, పొడి వెంట్రుకలతో రుద్ది పై విధంగా ప్రయోగం చేయాలి.
6. ప్రతీసారి పరిశీలనలను పట్టికలో నమోదు చేయాలి.
7. తర్వాత ఇదే విధంగా గాలి ఊదిన బెలూన్, దువ్వెన, పెన్సిల్ ఎరేజర్, స్టీల్ స్పూన్ లతో చేయాలి.
8. ప్రతీసారి పరిశీలనలను పట్టికలో నమోదు చేయాలి.

ignitephysics.weebly.com

## పరిశీలనలు :

| రుద్దబడిన వస్తువు | రుద్దుటకు ఉపయోగించిన వస్తువు | కాగితం ముక్కలను ఆకర్షించినదా ? లేదా ? |
|---|---|---|
| రీఫిల్ | కాగితం | |
| | పాలిథీన్ కాగితం | |
| | ఉన్ని గుడ్డ | |
| | పొడి వెంట్రుకలు | |
| గాలి ఊదిన బెలూన్ | కాగితం | |
| | పాలిథీన్ కాగితం | |
| | ఉన్ని గుడ్డ | |
| | పొడి వెంట్రుకలు | |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

| రుద్దబడిన వస్తువు | రుద్దుటకు ఉపయోగించిన వస్తువు | కాగితం ముక్కలను ఆకర్షించినదా ? లేదా ? |
|---|---|---|
| దువ్వెన | కాగితం | |
| | పాలిథీన్ కాగితం | |
| | ఉన్ని గుడ్డ | |
| | పొడి వెంట్రుకలు | |
| పెన్సిల్ ఎరేజర్ | కాగితం | |
| | పాలిథీన్ కాగితం | |
| | ఉన్ని గుడ్డ | |
| | పొడి వెంట్రుకలు | |
| స్టీల్ స్పూన్ | కాగితం | |
| | పాలిథీన్ కాగితం | |
| | ఉన్ని గుడ్డ | |
| | పొడి వెంట్రుకలు | |

**జాగ్రత్తలు :**

- బెలూన్ వంటి వాటిని రుద్దేటపుడు నెమ్మదిగా , జాగ్రత్తగా రుద్దాలి. లేకుంటే పగిలిపోతాయి.
- కాగితం ముక్కలను ఆకర్షించని సమయంలో కృత్యాన్ని మరోసారి చేసి సరిచూసుకోవడం మంచిది.
- పొడి వెంట్రుకలకు బదులుగా నేరుగా తలమీద వెంట్రుకలకు రుద్దవచ్చును.
- 

ignitephysics.weebly.com

**ఫలితము :** వివిధ వస్తువులతో రుద్దడం వల్ల వస్తువులు పొందిన ఆవేశాల ప్రభావాన్ని పరిశీలించుట జరిగినది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com